www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 20 మార్చి 2023
5
తూర్పుగోదావరి

ప్రవీణ్‌కుమార్‌కు చందన అభినందన

ప్రజాశక్తి - ధవళేశ్వరం

ఇటీవల సూరత్‌లో జరిగిన ఇండియా-బంగ్లాదేశ్ వీల్‌ఛైర్ క్రికెట్ టోర్నమెంట్ ఇండియాకు ప్రాతినిథ్యం వహించిన ధవళేశ్వరానికి చెందిన మానుపాటి ప్రవీణ్‌కుమార్‌ను వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రీనరీ, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ చందన నాగేశ్వర్ అభినందించారు. ఆదివారం పార్టీకార్యాలయంలో చందనను క్రీడాకారుడు ప్రవీణ్‌కుమార్ కలిశారు. రాబోయే రోజుల్లో మరింతగా రాణించి మంచి స్థాయికి చేరుకోవాలని చందన ఆకాంక్షించారు. రాబోయే మంగళ వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రవీణ్‌కు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని చందన తెలిపారు. ప్రవీణ్‌తో పాటు మదర్ థెరిస్సా సొసైటీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ వీల్ ఛైర్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు మల్లేశ్వరరావు, బాషా, పుష్కర్, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

విష జ్వరాల పంజా...

- రెండ్రోజులుగా వాతావరణంలో మార్పులు..
- రోగులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రులు
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్య ఆరోగ్య శాఖ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో సీజనల్ వ్యాధులు పంజా విసురుతున్నాయి. ఇటీవల రాత్రి, పగటి వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా చిన్న పిల్లలు, పెద్దలు పలు రకాల వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రధానంగా టైఫాయిడ్, మలేరియా, తదితర విషజ్వరాలతో పాటు శ్వాసకోస సంబంధిత కేసులు రెట్టింపు అవుతున్నాయి. ఫిబ్రవరి రెండోవారం నుంచి సీజనల్ వ్యాధులు పెరుగుతున్నాయని, వాతావరణ మార్పులతో పిల్లలు విషజ్వరాల బారిన పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. రెండు, మూడు రోజులుగా వాతావరణం చల్లబడటం, చల్లని గాలు లు వీయడం వంటి కారణాలతో చాలామంది రోగాల బారిన పడుతున్నారు. దీనికి తోడు దోమలు విజంభించడంతో సమస్య తీవ్రమవుతోందని ప్రజలు భయపడుతున్నారు.

ఆసుపత్రుల్లో పెరుగుతున్న ఒపి

జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో రోజురోజుకూ ఒపి పెరుగుతోంది. దగ్గు, జలుబు సమస్య పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తోంది. వైరల్ జ్వరం నాలుగైదు రోజుల్లో తగ్గుముఖం పడుతున్నా దగ్గు, జలుబు మాత్రం రెండు వారాలు పైగా తీవ్రత చూపిస్తోంది. ఈ క్రమంలో జిల్లాలోని సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి రోజూ 1000 నుంచి 1,200 వరకూ వరకు ఒపి కేసులు నమోదు అవుతున్నాయి. ఇతర ప్రభుత్వ ఆస్పత్రులలో సుమారు 100 ఒపిలు నమోదు అవుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని ప్రయివేటు ఆసుపత్రుల్లో సుమారు 1,500 నుంచి 2వేల వరకు ఓపీ నమోదు అవుతోంది. వీరిలో 30 శాతానికిపైగా జ్వరాలతో చిన్న పిల్లలు ఆసుపత్రికి వస్తున్నారు. నిత్యం 200కు పైగా రక్త నమూనాల పరీక్షలు చేస్తున్నారు. అయితే జ్వర పీడితులు అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సూచిస్తున్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్వరపీడితులు

ఇష్టానుసారంగా పరీక్షలు..

జిల్లాలో ఎక్కువగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చేవారు జ్వర బాధితులు మాత్రమే ఉంటున్నారు. ముఖ్యంగా ఏడేళ్లలోపు పిల్లలు జ్వరాల బారిన పడుతుండడంతో తల్లిదండ్రులు ఆసుపత్రులకు పరుగు తీస్తున్నారు. వారం, పది రోజులుగా ఏ ఆసుపత్రి చూసినా నిత్యం సాధారణం కంటే ఎక్కువగా ఒపిలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో నిర్వాహకులు అవసరం ఉన్నా లేకున్నా రక్తం, మూత్ర పరీక్షలు చేస్తున్నారు. ఆసుపత్రుల్లో అడ్మిట్ చేసుకొని రూ.వేలల్లో వసూలు చేస్తున్నారు. అడ్డగోలుగా మందులు రాస్తూ ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారని బాధితులు వాపోతున్నారు. ప్రైవేట్ ల్యాబ్‌లపై పర్యవేక్షణ కొరవడటంతో ధనార్జనే పరమావధిగా నిర్వాహకులు వ్యవహరిస్తూ రోగుల జేబులకు చిల్లు పెడుతున్నారు.

తాజా లక్షణాలు ఇవే...

తాజాగా విజృంభిస్తున్న ఈవైరస్ కారణంగా నిరంతరం దగ్గు, జ్వరం, జలుబు శ్వాసకోస సమస్యలు ఉంటాయి. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు ఇతరులతో చేతులు కలపడం, అలింగనం చేసుకోవడం కలిసి భోజనం వంటివి చేయకూడదు. తరచుగా చేతులు శుభ్రం చేసుకోవాలి. ప్రస్తుతం విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా మలేరియా, టైఫాయిడ్, చికెన్ ఫాక్స్ శ్వాసకోస వ్యాధులు, డయేరియా కేసులు నమోదవుతున్నాయి. నెల రోజుల్లోనే ఈ కేసులు అధికంగా వచ్చినట్లు వైద్య వర్గాలు అంటున్నాయి. సరైన సమయంలో ఆసుపత్రికి వచ్చే పిల్లలు త్వరగా కోలుకుంటున్నారని, నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. బహిరంగ ప్రదేశాలలో భౌతిక దూరం పాటించటంతో పాటు శానిటైజర్లను వినియోగించి చేతులను శుభ్రం చేసుకోవాలని, మాస్కులు ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు.

మెరుగైన వైద్యం అందిస్తున్నాం...

జిల్లాలో ఆసుపత్రులకు వివిధ జబ్బులతో వస్తున్న రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం. దగ్గు, జలుబు జ్వరం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి.. ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు వైద్యులు సలహాలు, సూచనలు పాటించాలి. ఆసుపత్రికి వచ్చే వారిలో ఎక్కువగా దగ్గు, జ్వరం, జలుబు వంటి లక్షణాలు ఉన్నాయి. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉన్నారు.

- డాక్టర్ కె.వెంకటేశ్వరరావు జిల్లా వైద్యశాఖ అధికారి

నిర్బంధంలో ఉన్న సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్, ఐద్వా జిల్లా కార్యదర్శి తులసి

వామపక్ష నాయకుల నిర్బంధం

'చలో విజయవాడ'ను అడ్డుకునేందుకు ప్రభుత్వం దుశ్చర్య

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

వామపక్ష పార్టీల నాయకులను పోలీసులు ఆదివారం హౌస్ అరెస్టు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చి హామీలను అమలు చేయాలని కోరుతూ వామపక్ష పార్టీలు ఈ నెల 20న 'చలో విజయవాడ'కు పిలుపునిచ్చాయి. అలాగే జిఒ 1ను రద్దు కోసం 'చలో అసెంబ్లీ'కి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసులను ప్రయోగిస్తోంది. వామపక్ష పార్టీల నాయకులను హౌస్ అరెస్ట్ చేయించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, ఐద్వా జిల్లా కార్యదర్శి టి.తులసి, ఆ పార్టీ నగర కార్యదర్శి బి.పవన్‌లతో పాటు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.రాజులోవను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మధు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర నాయకులు ముప్పాళ్ల సుబ్బారావును పోలీసులు అరెస్టు చేశారు. చలో అసెంబ్లీ, చలో విజయవాడ కార్యక్రమాలకు వెళ్లకూడదంటూ నోటీసులు జారీ చేశారు.

నిర్బంధాన్ని ఖండిస్తున్నాం : అరుణ్

ఈ నెల 20న విజయ వాడలో మహాధర్నాకు పిలుపునిచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలను జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల అరెస్టులు చేయడం, నోటీసులు ఇవ్వడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి టి.అరుణ్ తెలిపారు. జిఒ1కు వ్యతిరేకంగా 'చలో అసెంబ్లీ'కి పిలుపునిచ్చిన పౌర హక్కుల సంఘాల నాయకులు ముప్పాళ్ల సుబ్బారావును హౌస్ అరెస్టు చేయడం, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సిపిఎం సిపిఐ నాయకుల్ని ముందస్తు అరెస్టు చేయడం సరికాదని అరుణ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికైనా ఈ అప్రజాస్వామిక చర్యలకు స్వస్తి చెప్పి ప్రజల వాక్కును వినాలని సిపిఎం కోరుతుందని తెలిపారు. శాసనమండలి ఎన్నికల ఫలితాల తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం వైఖరి మార్చుకోకుండా నిరంకుశ పద్ధతులతో ప్రజాగళాన్ని అణచివేయాలనుకోవడం అవివేకమని పేర్కొన్నారు. తక్షణం ముందస్తు అరెస్టు చేసినవారిని విడుదల చేయాలని, నోటీసులను ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) తూర్పుగోదావరి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని తెలిపారు.

అంగన్‌వాడీలకు పోలీసుల నోటీసులు

తాళ్లపూడి : ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ, వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఈనెల 20, 21 తేదీల్లో జరుప తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి, ధర్నా కార్యక్రమాలకు హాజరు కావొద్దంటూ పోలీసులు అంగన్‌వాడీ నాయకులకు, కార్యకర్తలకు ఆదివారం నోటీసులు జారీ చేసింది. ఈ నిసన కార్యక్రమాలకు అనుమతి లేదని,హాజరైతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని నోటీసులో పోలీసులు హెచ్చరించారు. ఈ నోటీసులు జారీపై అంగన్‌వాడీలు తీవ్రంగా ఖండించారు. తాళ్లపూడిలో అంగన్‌వాడీ నాయురాలు జ్యోతికి పోలీసులు నోటీసులు ఇచ్చారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

- అందరికీ విద్య అందించడమే జగన్ సంకల్పం
- 'విద్యా దీవెన' విడుదల కార్యక్రమంలో
- రాజమహేంద్రవరం ఎంపీ భరత్‌రామ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్రంలో వైసిపి అధికారంలోకొచ్చాక ముఖ్యమంత్రి జగన్ విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని ఎంపీ మార్గాని భరత్‌రామ్ తెలిపారు. ఆదివారం తిరువూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 'జగనన్న విద్యా దీవెన' కార్యక్రమంలో సిఎం జగన్ పాల్గొని మూడవ త్రైమాసిక లబ్దిని లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో ఎంపీ ముఖ్యమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ మార్గాని భరత్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డురాకూడదనే వైసిపి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. నాణ్యమైన విద్యను అందించే దిశగా రాష్ట్రంలో పాఠశాలలు ఆధునికీకరిస్తున్నారన్నారు.. జగనన్న విద్యా దీవెన 3వ త్రైమాసికంగా తూర్పు గోదావరి జిల్లాలోని 32,592 విద్యార్థులకు 29,125 మంది తల్లుల బ్యాంకు ఖాతాలకు రు. 23.70 కోట్లు జమ చేశారన్నారు. ఆ మొత్తాన్ని వారి పిల్లల భవిష్యత్తుకి వినియోగించి ప్రయోజకులను చేయాలన్నారు. కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ పిల్లలకు ఇచ్చే ఆస్తి విద్యేనని నమ్మిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జి.జనార్ధన రావు, డిటిడబ్ల్యూఒ కె.జ్యోతి, డిబిసిడబ్ల్యూఒ పి.సత్యరమేష్, వివిధ కళాశాల విద్యార్థులు, వారి తల్లులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య రక్షణకు చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రజారోగ్య రక్షణకు చర్యలు తీసుకుంటామని ఎంపీ మార్గాని భరత్‌రామ్ తెలిపారు. నగరంలో 45వ డివిజన్ ఆర్ అండ్ బి వాంబే గృహాల్లో టాయిలెట్స్ పైపులైన్లు, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణ పనులను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వాంబే గహాల్లో నివసిస్తున్న ప్రజలు దశాబ్ద కాలంగా అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా గత ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల అవసరాలు, సమస్యలు స్వయంగా తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం, గుడ్ మార్నింగ్ కార్యక్రమాల్లో భాగంగా వార్డుల్లో పర్యటించిన సందర్భంగా ఈ సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. అందులో భాగంగా రూ.1.87 కోట్లతో ఈ పనులను చేపడుతున్నామన్నారు. 16 బ్లాకులకు సెప్టిక్ ట్యాంకులు లేవన్నారు. రూ.87 లక్షలతో వీటిని నిర్మిస్తున్నామని తెలిపారు. త్వరలో రైతు బజారు ఏర్పాటు చేస్తామన్నారు.

బ్లేడ్ బ్యాచ్ పై నిఘా..

ఈ ప్రాంత ప్రజలు బ్లేడ్ బ్యాచ్ గురించి చెప్పి ఆందోళన చెందారన్నారు. దీనిపై పోలీసులు పూర్తి నిఘా పెట్టారని చెప్పారు. ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదన్నారు. పోలీసులు రాత్రి నుంచి తెల్లవారే వరకూ నిఘా పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, 45వ వార్డు ఇన్‌ఛార్జి కె.రాజేష్, 7వ వార్డు ఎమ్‌డి రఫీ గౌస్, నగర పాలక సంస్థ ఎస్ఇ పాండురంగారావు, వైసిపి నేతలు మజ్జి అప్పారావు, ఆరిఫ్ ఖాన్, సప్పా ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోరాట చైతన్య ప్రతీక మల్లు స్వరాజ్యం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మహిళా పోరాట చైతన్య ప్రతీక మల్లు స్వరాజ్యం అని పలువురు వక్తలు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో స్వరాజ్యం ప్రథమ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. తొలుత మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరావు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. స్వరాజ్యం అక్షరాలు నేర్వకనే అసెంబ్లీలో ఎరుపు సంతకం చేసిన శక్తి అని అన్నారు. 1945, 46లో సాయుధ పోరాటంలో దొరల అహంకారంపై తిరుగుబావుటా ఎగరేస్తూ ఉక్కు స్వరాన్ని వినిపించిన విప్లవనారి అని కొనియాడారు. నైజాం సర్కార్‌ను గడగడలాడించిన ధీర వనిత అన్నారు. తన ఆట, పాట, పోరాటాలతో ప్రజల్ని నిత్యం చైతన్యపరిచిన పోరాటాల దీప్తి అని అన్నారు. తుది శ్వాస వరకూ ఆమె అదే పోరాట స్పూర్తిని కొనసాగించారన్నారు. బిగించిన పిడికిలిని సడలించని స్ఫూర్తిప్రదాత అని గుర్తు చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మహిళా అయి ఉండి నిజాం అరాచకాలకు, భూస్వాములకు వ్యతిరేకంగా రైతాంగాన్ని, కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి తుపాకీ పట్టి పోరాడిన వీరనారి మల్లు స్వరాజ్యం అని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో దోపిడీ రాజ్యం పోవాలని కార్మిక వర్గ రాజ్యం రావాలని కమ్యూనిస్టు పార్టీలో చేరి కేంద్ర కమిటీ స్థాయిలో తన పోరాటాన్ని కొనసాగించారాని గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో మహిళలకు అండగా హక్కుల కోసం మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసి అనేక పోరాటాలు చేశారని, అసెంబ్లీలో మహిళా స్వరాన్ని గర్జనల వినిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాజమహేంద్రవరం నగర కార్యదర్శి బి.పవన్, పార్టీ నాయకులు బి.రాజులోవ, పి.తులసి, కె.ఎస్.వి.రామచంద్రరావు, సుందర్ బాబు, కర్రి రామకృష్ణ, వెంకటేశ్వరావు, కృష్ణ, బేబిరాణి తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యంకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

సత్యదేవా నర్సరీలో గజల్ శ్రీనివాస్

ప్రజాశక్తి-కడియం

కడియపులంక సత్యదేవా నర్సరీని సాహితీ సౌరభం గజల్ శ్రీనివాస్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పూలు, మొక్కల కూర్పుతో స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన తన ఆకతిని చూసిన గజల్ శ్రీనివాస్ మంత్ర ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు నర్సరీ అధినేత పుల్లా చిన సత్యనారాయణ అపూర్వ స్వాగతం పలికి, భారీ గజ మాలలు, పూల కిరీటంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పుల్లా కుటుంబ సభ్యులతో తనకు చిరకాలంగా మంచి స్నేహ సంబంధాలున్నాయన్నారు. పుల్లా కుటుంబ సభ్యులు తనకు చేసిన సత్కారం ఎన్నటికీ మరువలేనిదన్నారు. అనంతరం పుల్లా చినసత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామ దేవత ముసలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యుల సత్కార కార్యక్రమంలో గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు మెమెంటోలను అందజేశారు. అంతకు ముందు ఆయన ఇటీవల పున్ణనిర్మించిన గ్రామ దేవత ముసలమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి , ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లా చంటి, పుల్లా ఆంజనేయులు, పుల్లా వీర వెంకట్రావు , తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలని వినతి

చాగల్లు : వైద్య ఆరోగ్య శాఖలో ఎంపిహెచ్ఎ(మేల్), స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2, ఫార్మాసిస్ట్ గ్రేడ్-2, ఆప్తాల్మిక్ ఆఫీసర్‌లను రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సర్వీస్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పివి.సత్యనారాయణ ప్రభుత్వానికి విన్నవించారు. అసోసియేషన్ జిల్లా ఆడ్ హాక్ కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. నూతన అధ్యక్షునిగా పివి.సత్యనారాయణ, జనరల్ సెక్రటరీగా విజయరామకృష్ణ, జనరల్ సెక్రెటరీ-1గా నరసింహారాజు జనరల్ సెక్రెటరీ-2గా జిఎన్.దుర్గాప్రసాద్, ట్రెజరర్‌గా పి.శ్రీనివాసరావు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా పి.కష్ణంరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు. తాము 20 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నామనానరు. ప్రతిపక్ష నాయకునిగా ఉన్న సమయంలో జగన్ ఇచ్చిన హామీ ఇచ్చిన మేరకు వైద్య, ఆరోగ్య శాఖలోని కేడర్లన్నీ రెగ్యులర్ చేయాలన్నారు. పిఆర్‌సిని పునరుద్ధరించాలన్నారు. కాంట్రాక్టు వ్యవస్థలో పనిచేస్తూ అకాల మరణం చెందిన ఉద్యోగులకు కారుణ్య నియామకానికి అనుమతి ఇవ్వాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా 62 ఏళ్ల ఉద్యోగ విరమణ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లంక మణికాంత్, నాయకులు సీలం రమేష్ తదితరులు హాజరయ్యారు.

రాష్ట్ర స్థాయికి రెండు ప్రాజెక్టుల ఎంపిక

కడియం : జిల్లాకు చెందిన రెండు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ఇఎండిపి ప్రదర్శనకు ఎంపికయ్యాయని జిల్లా సైన్స్‌న అధికారి జివిఎన్.శ్రీనివాస్‌నెహ్రూ తెలిపారు. విద్యార్థులు టివి, పారిశ్రామిక, ఆర్థిక అక్షరాస్యతపై వారికి ఏ మేరకు అవగాహన కలిగిందో తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ్ సంస్థ సంయుక్తంగా 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంటర్ ప్రెన్యూరియల్ మైండ్ సెట్ డెవలప్‌మెంట్(ఇఎండిపి) కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాల ద్వారా పలు ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారన్నారు. బొమ్మూరు డైట్ శిక్షణ కళాశాలలో ప్రాజెక్ట్ ఎక్స్-పో 2023 ప్రదర్శనలో జిల్లా స్థాయికి ఎంపికైన ప్రాజెక్టులను ఈ నెల 18న ప్రదర్శించారని తెలిపారు. ధవళేశ్వరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కడియం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దుళ్ళ విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయన్నారు. ఈ నెలాఖరున జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీటిని ప్రదర్శిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఇఎండిపి జిల్లా మేనేజర్ ఉదయ్ కుమార్, డైట్ ప్రిన్సిపల్ ఎన్ఆర్.సుబ్రహ్మణ్యం, సూర్యనారాయణ, సమగ్ర శిక్షా ఎఎంఒ గౌరీ శంకర్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఏం లాభం సార్.. ఓటేయడం రానోళ్లందర్నీ దొంగ ఓటర్లుగా చేర్చాం.. ఇప్పడవన్నీ చెల్లకుండా పోయాయి ..!!

టిడిపి విజయోత్సవ సంబరాలు

ప్రజాశక్తి -దేవరపల్లి, తాళ్లపూడి, గోపాలపురం, నల్లజర్ల

ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా గురువారం దేవరపల్లిలోని మాజీ ఎంఎల్ఎ ముప్పిడి క్యాంపు కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. మాజీ ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వర ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. అలాగే కొవ్వూరు గోపాలపురం నియోజకవర్గాల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. గోపాలపురం నియోజకవర్గం పరిధిలోగల వాదాలకుంట గ్రామంలోప్రజల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారన డానికి ఎంఎల్‌సి ఎన్నికలే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం మాజీ ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు, చాగల్లు జడ్‌పిటిసి మాజీ సభ్యులు అల్లూరి విక్రమాదిత్య, రెండు నియోజకవర్గాలకు చెందిన నాయకులు కాకర్ల సత్యేంద్ర, గణేష్, భరత్, జగన్, రమణ, పండు రాజు, నున్న రామ్మోహన్‌రావు, అబ్బులు, రమేష్ రాంబాబు, సురేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు. నల్ల జర్లలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ముందుగా స్థానిక చెక్ పోస్ట్ సెంటర్లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమీపంలోనే ఉన్న పార్టీ కార్యాలయం వద్ద. కేక్ కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో యలమాటి శ్రీనివాసరావు, పసుమర్తి రతిష్. జమ్ముల సతీష్, యుద్ధనపూడి బ్రహ్మ రాజు, వేపూరి దాలయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మీరాసాహెబ్, వి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



నల్లజర్లలో టిడిపి శ్రేణుల సంబరాలు

భారీ వర్షంతో ప్రజల ఇక్కట్లు

ప్రజాశక్తి -దేవరపల్లి, తాళ్లపూడి, ఛాగల్లు

అల్పపీడనం కారణంగా ఆదివారం ఉదయం ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ఉదయం నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వర్షాల వల్ల పంటలు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాళ్లపూడిలో 44.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆదివారం తెల్లవారు జాము నుంచి భారీ ఈదురుగాలులతో వర్షం పడింది. అకాల వర్షం వల్ల మామిడి, జీడి మామిడి పంటలకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే చాగల్లు మండలం 9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఇన్‌ఛార్జి తహశీల్దార్ నిరంజన్ తెలిపారు

ఆధార్ ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఆధార్ నవీకరణ కోసం మండలంలో ప్రత్యేక ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ ఎ.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం చివటం గ్రామం, మంగళవారం మోర్త గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ ప్రత్యేక క్యాంపులను ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

పెద్దేవంలో ఈగ కాట్రాజు (58) అనే వద్ధుడు గ్రామంలో భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్నాడు. యానాది కాలనీలో ఉంటూ ఆదివారం మృతి చెందాడు. అతనికి దహన సంస్కారాలు కోసం మానవతా సభ్యులు స్థానిక శ్రీ లక్ష్మీ గణపతి రైస్ మిల్ యజమాని సాయన సుబ్బారావు, జమ్ముల శ్రీనివాస్ ఆర్థిక సాయంతో అంత్యక్రియలు నిర్వహించారు. బలుసు వీరయ్య, అన్నవరం, సూరన్న, చెరుకూరు సాయి, సిరిపల్లి కొండయ్య తదితరులు అంత్యక్రియలకు సహకరించారు.

'వంగపండు' కుటుంబానికి ఎంపీ భరత్ పరామర్శ

ప్రజాశక్తి- కడియం

పితృ వియోగంతో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్టు వంగపండు వీరభద్రరావు సోదరులను ఆదివారం రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ పరామర్శించారు. రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వంగపండు సోదరులు వీరవెంకట సత్యన్నారాయణ, వెంకట్రావు, వీరభద్రరావు కుటుంబసభ్యులకు తన సంతాపాన్ని తెలియజేశారు. పరామర్శించిన వారిలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి రావిపాటి రామచంద్రరావు, ఐఎస్ఎ మాజీ అధ్యక్షులు పల్ల సుబ్రహ్మణ్యం, వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షులు ఈలి గోపాలం, ఆరేటి వెంకట్రావు, తదితరులు ఉన్నారు.

కడియంలో అడ్వెంచర్ క్యాంప్

ప్రజాశక్తి- కడియం

సాహసాలు చేయాలని అందరికీ ఉంటుంది. కానీ నిజంగా చేయాలంటే మాత్రం కొందరికే సాధ్యపడుతుంది. అలా సాహసాలు చేసే వారి పట్ల కళ్లింత చేసి చూస్తూ ఊరకుండిపోవడం, ఆపై అభినందనలు తెలపడం చూపురుల వంతు. మండలంలోని వేమగిరి - బుర్రిలంక ఇసుక ర్యాంపులో ఆదివారం 'మహేంద్రా థార్ అడ్వెంచర్ క్యాంప్' నిర్వహించారు. వీరు చేసే సాహసోపేతమైన డ్రైవింగ్ విన్యాసాలు చూసేందుకు ప్రజలూ అధికంగానే తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్ సైతం ఉత్సాహంగా ఇసుక గుట్టల నడుమ మెరుపు వేగంతో వాహన డ్రైవింగ్ చేసి క్యాంపులో పాల్గొన్న యువతకు సవాలు విసిరారు. ఎంపీ వాహన డ్రైవింగ్‌ను ఆసక్తిగా తిలకించి, పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎంపీ భరత్‌తో సెల్ఫీలు దిగేందుకు క్యాంపులో పాల్గొన్న యువకులు ఆసక్తి చూపారు.

అడ్వెంచర్ క్యాంపులో పాల్గొన్న ఎంపీ భరత్‌రామ్

నేరాలు ఘోరాలు

బోల్తా కొట్టిన ఆర్‌టిసి బస్సు

డివైడర్‌ను ఢీకొని బస్సు బోల్తా

ప్రజాశక్తి-కోటనందూరు

జాతీయ రహదారిపై తుని తాండవ రిజర్వాయర్ వంతెన వద్ద ఆర్‌టిసి బస్సు ఆదివారం తెల్లవారుజామున డివైడర్‌ను ఢీకొన్న సంఘటనలో బోల్తా పడింది. బస్సులో 20 మంది ప్రయాణికులు ఉండగా ఐదుగురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని పోలీసులు ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలను అందిస్తున్నారు. వారికి స్వల్ప గాయాలయ్యాయని, చికిత్స అనంతరం వారిని సొంతూళ్లకు తరలించామని తుని పట్టణ ఎస్‌ఐ మురళీమోహన్ తెలిపారు

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-జగ్గంపేట

మండల పరిధిలోని పామాయిల్ తోటలో పేకాట శిబిరంపై ఆదివారం పోలీసులు దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్టు ఎస్‌ఐ విద్యాసాగర్ తెలిపారు. జగ్గంపేట గ్రామ శివారున పామాయిల్ తోటలో పేకాడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.1200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని సోమవారం కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

రైల్వే స్టేషన్‌లో అంగన్‌వాడీలను అరెస్టు చేస్తున్న పోలీసులు

40 మంది అంగన్‌వాడీల అరెస్టు

ప్రజాశక్తి-సామర్లకోట

నేడు చలో విజయవాడ కార్యక్రమానికి తరలి వెళుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలను ఆదివారం రాత్రి 12 గంటలకు సామర్లకోట రైల్వేస్టేషన్లోని సామర్లకోట పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులను అడ్డుకునేందుకు వచ్చిన సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతి కుమార్‌పై పోలీసులు దురుసుగా వ్యవహరించారు. రాయగడ గుంటూరు ఎక్స్‌ప్రెస్‌లో చలో విజయవాడకు వెళుతున్న సుమారు 40 మంది అంగన్‌వాడీలను అధిక సంఖ్యలో పోలీసులు మోహరించి బలవంతంగా ఆటోల్లో ఎక్కించి పోలీస్ స్టేషన్‌లకు తరలించారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కొవ్వూరు రైల్వే స్టేషన్ శివారు ఒక వ్యక్తి రైలుకింద తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. తాడేపల్లిగూడెం రైల్వే ఎస్‌ఐ జి.శ్రీహరి తెలిపిన వివరాల మేరకు మృతుడు జెపి వెంచర్స్‌కు చెందిన వ్యక్తిగా అనుమానిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్యకు పాల్పడి ఉండొచ్చనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అనుమానాస్పద మరణంగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. పూర్తి వివరాలు విచారణలో తేల్చాల్సి ఉందన్నారు.

'ఉపాధి' పనులపై ప్రజా వేదిక

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ మండల ప్రజా వేదిక మండలంలోని ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. వారం రోజులుగా మండలంలోని 17 గ్రామపంచాయతీల్లో నిర్వహించిన జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో వచ్చిన అంశాలను సమీక్షించారు. పనులు మస్తర్లలో వచ్చిన వ్యత్యాసాలను గుర్తించి ఆయా సిబ్బందికే రికవరీ చేయాలని ఆదేశించారు. గతం కంటే ఉపాధి పనులు తగ్గిన విషయాన్ని ఈ సందర్భంగా అధికారులు గుర్తించారు. మొక్కల పెంపకం జరిగిన తీరును సమీక్షించారు. ఎంపిపి రాయుడు సునీత, డిఆర్‌డిఎ పీడీ వెంకటలక్ష్మి, జాతీయ ఉపాధి హామీ పథకం, జిల్లా అధికారి జ్యోతి, ఎంపిడిఒ ఎం.అనుపమ, ఎపిఒ అన్నపూర్ణ, పలువురు ఎస్‌ఆర్‌పిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

సామాజిక తనిఖీల్లో రూ.9,95,0478 రికవరీ

ప్రజాశక్తి -కరప

ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సామాజిక తనిఖీ నిర్వహించినట్టు ఎపిఒ పి.రమణ కుమార్ తెలిపారు. స్థానిక మండల సమావేశ భవనంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి ఎంపిడిఒ కె.స్వప్న ఆధ్వర్యంలో మండల అధ్యక్షురాలు పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించిన తనిఖీలో డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, అంబుడ్స్‌మన్ ఎం.జ్యోతి సామాజిక తనిఖీ నిర్వహించారు. పి ఆర్ వర్క్ నుంచి రూ.5 లక్షల 44 వేల 730 ఆర్డబ్ల్యూఎస్ వర్కు నుంచి రూ.4,46,748 ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి రూ.4000 రికవరీ చేసినట్టు వెంకటలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, రమణకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గంగాధర్ దంపతులకు సన్మానం

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్యా విద్యా సంస్థల మీడియా మేనేజర్, జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్, దుర్గలక్ష్మి దంపతుల వివాహ రజతోత్సవం సందర్భంగా ఆదివారం వారిని ఘనంగా సత్కరించారు. వారి కుమార్తె వర్షిత, కుమారుడు సాయి వంశీ, వైసిపి సీనియర్ నాయకుడు దవులూరి సుబ్బారావు, తోటకూర సాయి రామకష్ణ, బంధుమిత్రులు పాల్గొని గంగాధర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

మహిళల భద్రత కోసం చర్యలు

దిశ డిఎస్‌పి మురళీ మోహన్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జిల్లా ఎస్‌పి ఎం.రవీంద్రనాథ్ బాబు పర్యవేక్షణలో మహిళలు భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని 'దిశ' కాకినాడ జిల్లా డిఎస్‌పి సుంకర మురళీమోహన్ అన్నారు. మహిళలు, యువతులకు రక్షణ కల్పిస్తామని తెలిపారు. ఏ సమయంలో ఫోన్ చేసినా క్షణాల్లో స్పందించేలా దిశ సిబ్బంది పని చేస్తున్నారని చెప్పారు. మోసాలు, వేధింపులు ఇలా పలు దశల్లోనూ మహిళలు హింసను ఎదుర్కొంటున్నారని, మహిళలపై జరిగే నేరాల నియంత్రణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిశ పోలీసు స్టేషన్లు పని చేస్తున్నాయన్నారు. 'దిశ' యాప్ ద్వారా కూడా ఫిర్యాదులు అందుతున్నాయని వివరించారు. ప్రజాశక్తి ముఖాముఖిలో ఆయన పలు అంశాలను తెలిపారు.

దిశ పోలీసు స్టేషన్‌ల ద్వారా ఎలా సేవలందిస్తున్నారు..

ప్రభుత్వం మహిళలకు సత్వర న్యాయం అందించే ఉద్దేశంతో దిశ పోలీస్ స్టేషన్లు పని చేస్తున్నాయి. దిశ పోలీసు స్టేషన్లో కేసుల నమోదు, దర్యాప్తు మొదలు నిందితులకు శిక్ష పడే దాకా పని చేయాల్సి ఉంటుంది. జిల్లా ఎస్‌పి పర్యవేక్షణలో ప్రత్యేక ప్రణాళికతో పోలీసు వ్యవస్థపై మహిళల్లో విశ్వాసం పెరిగేలా పనిచేస్తున్నాం.

మహిళలపై నేరాల అదుపునకు ఏ చర్యలు తీసుకుంటున్నారు..

జిల్లా ఎస్‌పి ఆధ్వర్యాన విజిబుల్ పోలీసింగ్, దిశ కార్యక్రమాలు పటిష్టంగా అమలవుతున్నాయి. నేర ప్రభావిత ప్రదేశాల జియో మ్యాపింగ్, మహిళా పోలీసుల పర్యవేక్షణ తదితర చర్యల ద్వారా మహిళలపై జరిగే తీవ్ర నేరాలు తగ్గుముఖం పట్టాయి.

దిశ అప్లికేషన్ కు స్పందన ఎలా ఉంది..

సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి ఆవిష్కరించిన దిశ అప్లికేషన్‌కు మహిళల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తోంది. దిశ యాప్ డౌన్ లోడ్లు, రిజిస్ట్రేషన్ల డేటా చూస్తే ఈ విషయం తెలుస్తుంది. మహిళలు, విద్యార్థినిలకు అవగాహన కల్పించేందుకు జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో యాప్ డౌన్లోడ్ కోసం ప్రణాళికాబద్ధంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాము. ఇప్పటి వరకూ దిశ మొబైల్ యాప్‌ను 10,14,429 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

మహిళలు, బాలికలపై అఘాయిత్యాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..

స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, ఐసిడిఎస్ సంస్థల ప్రతినిధుల సహకారంతో మహిళలపై జరిగే అఘాయిత్యాల నివారణకు కషి చేస్తున్నాం. ఇప్పటికే సంస్థల ప్రతినిధులతో మాట్లాడి విస్తతంగా అవగాహన సదస్సులు నిర్వస్తున్నాం. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశంపై పలు విద్యాసంస్థల్లో బాలికలకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నాం. రాత్రి సమయాల్లో రవాణా సౌకర్యాల్లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలను తమ ఇళ్లకు సురక్షితంగా తరలించేందుకు ఎస్‌పి ఆదేశాలతో డ్రాప్ ఎట్ హోమ్ కార్యక్రమం అమలవుతోంది.

యువత, మహిళలు మోసపోవడానికి ప్రధాన కారణాలను గుర్తించారా..

ఆకర్షణల మోజులో ప్రేమ పేరుతో ఎక్కువ మంది యువతులు మోసపోతున్నారు. మానసిక పరిపక్వత లేకపోవడంతో మోసాలకు ఆస్కారం ఉంది. సోషల్ మీడియా సాధనాల్లో ఎదుటి వారి వ్యక్తిగతం, చరిత్ర తెలుసుకోకుండా ఎస్ఎంఎస్‌లకు ఆకర్షితులపై ప్రేమలో పడటం సరికాదు. విద్యార్థుల్లో మానసికంగా అవగాహన పెంచేందుకు కళాశాలల్లో సదస్సులు ఏర్పాటు చేసి ప్రేమ పేరుతో జరిగిన ఘటనలు, మేము నమోదు చేసిన కేసులను వివరిస్తూ విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్నాం.

యువతుల తల్లిదండ్రులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..

అనుక్షణం పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి. విధుల్లో ఎంత ఒత్తిడికి గురవుతున్నా పిల్లల విషయంలో అశ్రద్ధ చేయకూడదు. కళాశాలకు వెళ్లిరావడం, చదువులు-ఫలితాలు, స్నేహాలు తదితర విషయాలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తుండాలి. పిల్లల చేతికి అవసరానికి మించి డబ్బు ఇవ్వకూడదు. చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా చూసుకోవాలి. ఇంట్లో ఉన్నప్పుడు పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడాలి. పిల్లలతో అధిక సమయం గడిపేందుకు ప్రయత్నించాలి.

ఆడవారిపై హింసను నివారించేందుకు సూచనలు ఏమిటి..

మహిళలపై జరుగుతున్న హింసల్లో ప్రధానంగా గహహింసను తగ్గించాల్సి ఉంది. కోడలైనా, కూతురైనా ఒకటే అనే భావన మహిళల్లో రావాలి. కోడలు కూడా అత్తను తల్లిగా భావిస్తే వివాదాలు రావు. గహహింసను కౌన్సెలింగ్ ద్వారా తగ్గించడానికి వీలవుతుంది. ఆరంభంలోనే కుటుంబసభ్యులు ఎడమొహం, పెడమొహంగా కాకుండా మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయి.

ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలుపు శుభపరిణామం

ప్రజాశక్తి-తాళ్లరేవు

ఉత్తరాంధ్ర, రాయలసీమలో మూడు పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానాలను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకోవడం పట్ల ఆ పార్టీ తాళ్లరేవు మండలం నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. తాళ్ళరేవు సంతపేట సెంటర్లో కార్యకర్తలు, నాయకులు సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుతూ నినాదాలు చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఇది ఒక శుభ పరిణామం అన్నారు. ఎన్నికల్లో అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా పట్టభద్రులు తెలుగుదేశానికి పట్టం కట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి వెంకటరమణ, వాడ్రేవు వీరబాబు, పొన్నమండ రామలక్ష్మి, కట్టా ఉమామహేశ్వరి, గంజా సూరిబాబు, రోళ్ళ త్రిమూర్తులు, వెంకటేశ్వరరావు, వెంటపల్లి చక్రవర్తి, వెంట పల్లి చంద్రమౌళి పాల్గొన్నారు.

సంబరాలు జరుపుకుంటున్న టిడిపి నాయకులు

పర్యావరణ రక్షణకు మొక్కల పెంపకం

ప్రజాశక్తి-అన్నవరం

క్షీణిస్తున్న పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంపకం దోహదం చేస్తుందని అన్నవరం దేవస్థానం ఛైర్మన్ ఐ.వి రోహిత్ అన్నారు. వక్ష యజ్ఞం కింద ఆదివారం సజ్జగిరి కొండపైన వేద పాఠశాల ఆవరణలో ఇన్‌ఛార్జి ఇఒ ఆజాద్ సమక్షంలో చైర్మన్ ఐవి.రోహిత్ వివిధ రకాల వక్ష జాతులకు సంబంధించి మొక్కలను నాటారు. అనంతరం ఇఒ ఆజాద్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు వివిధ రకాల ఔషధ మొక్కలు నాటారు. ఆ ప్రాంతంలో సుమారు 100 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు సిబ్బంది, పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న చైర్మన్ రోహిత్, ఇఒ

ఐజెయు జాతీయ సభ్యునిగా విల్సన్

ప్రజాశక్తి - పెద్దాపురం

ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా పట్టణానికి చెందిన ప్రైమ్ నైన్ విలేకరి విల్సన్ రాయ్ (చింటూ) ఎంపికయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లో ఈ నెల 17, 18 తేదీల్లో జరిగిన జాతీయస్థాయి ప్లీనరీ సమావేశాల్లో ఆయనను ఎంపిక చేశారు. ఆదివారం ఆయన పెద్దాపురంలో మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కషి చేస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు ఆయనను అభినందించారు.

నూకాలమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

కాండ్రకోటలో ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభమై 45 రోజులపాటు జరిగే నూకాలమ్మ వారి జాతర ఏర్పాట్లను ఆదివారం పెద్దాపురం ఎస్‌ఐ వి సురేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన అధిక సంఖ్యలో యాత్రికులు వస్తే యాత్రికులు ఇబ్బందులు పడకుండా దేవస్థానం వారు చేసిన ఏర్పాట్లు, సదుపాయాలు, వేగంగా యాత్రికులు అమ్మవారిని దర్శించుకునేందుకు తీసుకున్న చర్యలు, యాత్రికులకు కనీస సదుపాయాలు వంటి అంశాలన్నీ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఒ పి.సూర్యనారాయణ, జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, దేవస్థానం చైర్మన్ గవరసాన వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

పూడికతీతకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నగరంలో డ్రెయినేజీల్లో పూడిక పేరుకుపోతోందని, వెంటనే చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ ఎంహెచ్‌ఒ వినూత్నకు ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆదేశించారు. ఆదివారం నగరంలోని లాలా చెరువు మీదుగా ఒక కార్యక్రమానికి వెళుతున్న ఆయన రోడ్డుకు ఒక వైపున వర్షపు నీరు నిలిచిపోయి ఉండటంతో వెంటనే కారు దిగి రోడ్డు విస్తరణ పనులు చూశారు. అదే రహదారిపై వర్షపు నీరు రోడ్డు పొడవునా నిలిచి ఉండటాన్ని గమనించారు . ఆ పక్కనే మురుగు కాలువలో నీరు నిలిచిపోవడం, పూడిక కూడా పేరుకుపోయి ఉండటంతో ఎంహెచ్‌ఒకు ఎంపీ భరత్ ఫోన్ చేసి లాలాచెరువు డ్రెయినేజీల పరిస్థితిని వివరించారు. సిబ్బందిని పంపి ఇదంతా శుభ్రం చేయించాలని ఆయన ఆదేశించారు. వెంటనే సిబ్బందిని పంపిస్తానని ఎంపీకి ఎంహెచ్‌ఒ తెలిపారు. ఎంపీ భరత్ వెంట నగర వైసిపి అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఎన్వీ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

స్టాలిన్‌కు పరామర్శ

రాజమహేంద్రవరం రూరల్ కడియం మండలం జేగురుపాడు సర్పంచ్, కడియం మండల వైసిపి అధ్యక్షుడు స్టాలిన్‌ను ఎంపీ మార్గాని భరత్ రామ్ పరామర్శించారు. స్టాలిన్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. స్టాలిన్ ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్నారు. ఆదివారం స్టాలిన్ ఇంటికి వెళ్లిన ఎంపీ భరత్ పరామర్శించారు. అలాగే 'విజన్ ఆఫ్ ది పీపుల్' పాత్రికేయుడు వంగపండు వీరభద్రరావును ఎంపీ భరత్ పరామర్శించారు. భద్రరావు తండ్రి వంగపండు రామకృష్ణ ఈ నెల 8న మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎంపీ కడియం భాస్కర రామనగర్ లోని పాత్రికేయుడు వీరభద్రరావు నివాసానికి వెళ్ళి పరామర్శించారు. మృతుడు రామకృష్ణ చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళు లర్పించారు.

అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని డిఎస్‌పి మురళీకష్ణారెడ్డి హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని హోటల్స్, లాడ్జ్ ఓనర్లతో డిఎస్‌పి సమావేశం ఏర్పాటు చేశారు. హోటల్స్, లాడ్జిలలో పాటించాల్సిన నిబంధనలను యజమానులందరికీ వివరించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు రూమ్స్ కేటాయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. భోజన హోటల్స్, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ రాత్రిపూట సమయాన్ని పాటించాలన్నారు. అన్ని వాణిజ్య భవనాలలో చట్ట ప్రకారం సిసి కెమేరాలు కచ్చితంగా ఉండాలన్నారు.

రాష్ట్ర స్థాయికి చరణ్ కార్తిక్ ఎంపిక

ప్రజాశక్తి-గోకవరం

2021-2022 సంవత్సరానికి సంబంధించిన జిల్లాస్థాయిలో ఆన్ లైన్ లో నిర్వహించిన పరీక్షకు రంపఎర్రంపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 10వ తరగతి చదువుతున్న తాడేపల్లి చరణ్ కార్తీక్ ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం ప్రమీల రాణి తెలిపారు ఈ సందర్భంగా ప్రమీలరాణీ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును ఈనెల చివరి వారంలో కాకినాడలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రదర్శించవలసి ఉంటుందని తెలిపారు మల్టీ పర్పస్ అగ్రికల్చర్ రోబో అనే ప్రాజెక్టును గైడ్ ఉపాధ్యాయునిగా మండపాక హరిబాబు వ్యవహరిస్తారని తెలిపారు రాష్ట్ర స్థాయికి ఎంపికైనా చరణ్ కార్తిక్ ను ఉపాధ్యాయులు అభినందించారు.

నగరాభివృద్ధిలో 'రౌతు'ది ప్రత్యేక పాత్ర

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరం అభివృద్ధిలో మాజీ ఎంఎల్‌ఎ రౌతు సూర్యప్రకాశరావుది ప్రత్యేక పాత్ర అని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. ఆదివారం కొత్తపేట రౌతు తాతాలు కల్యాణ మండపంలో రౌతు సాధించిన విజయాలపై 'చట్ట సభలలో గోదావరి గళం' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ భరత్ ముఖఅతిథిగా హాజరై కీలకోపన్యాసం చేశారు. రౌతు ఎంఎల్‌ఏగా, టిటిడి బోర్డు సభ్యునిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. రౌతు అంటే నగర ప్రజలందరిలో మంచి మనిషి, మంచి నాయకునిగా గుర్తింపు ఉందన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా మరింత రాణించాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రస్తుతం బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. విభజన సమయంలో ఇస్తామన్న 'ప్రత్యేక హోదా' ప్రస్తావననే మరిచారన్నారు. రాష్ట్ర విభజనకు సంబంధించి ప్రైవేట్ బిల్లును లోక్‌సభకు సమర్పించామని, త్వరలోనే చర్చకు వస్తుందని ఎంపీ భరత్ తెలిపారు. అనంతరం మాజీ ఎంఎల్‌ఎ రౌతు సూర్యప్రకాశరావు ఎంపీ భరత్‌ను సత్కరించారు.

అక్రమ అరెస్టులు దారుణం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిఒ నెంబర్ వన్ రద్దు చేయాలని కోరుతూ సోమవారం జరపతలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని భగ్నం చేయడం కోసం సిపిఐ, వివిధ ప్రజా సంఘాల నాయకులను ముందస్తు అక్రమ అరెస్టులు చేయడం దారుణమని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు విమర్శించారు. ఆదివారం మధ్యాహ్నం సిపిఐ కార్యాలయానికి పోలీసులు విచ్చేసి విజయవాడ వెళ్తున్న నాయకులను అడ్డగించారు. అంతేకాకుండా సిపిఐ నాయకులు తాటిపాక మధు, కొండ్రపు రాంబాబు, వి. కొండలరావు, చప్ప రమణ, ఎమ్మెస్ రాజు దేవుడు తదితర నాయకులకు నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి చట్టాలు తీసుకొచ్చి జగన్ ప్రభుత్వం ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోందని అన్నారు ప్రభుత్వం చేపడుతున్న విధానాలపై ప్రజలు రాజకీయ పార్టీలు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉద్యమాలు చేపడుతున్నారని ఉద్యమాలకు భయపడిన జగన్ ప్రభుత్వం జిఒ1 నల్ల చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు మానవ హక్కులనేత ముప్పాళ్ళ సుబ్బారావు ను ముందస్తు అరెస్ట్ చేయడం దారుణం అన్నారు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా అమలాపురం ముమ్మిడివరం రామచంద్రపురం కాకినాడ తుని పెద్దాపురం తదితర ప్రజాసంఘాల పార్టీల వామపక్ష పార్టీల నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం దారుణం అన్నారు

సినీనటుడు నారాయణమూర్తి సందడి

ప్రజాశక్తి - కడియం

కడియం గ్రామానికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిలుకూరి శ్రీనివాస్ ఇంట ప్రముఖ సినీ నటుడు, నిర్మాత, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి సందడి చేశారు. రాజమహేంద్రవరంలోని ఒక ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం ఆయన వచ్చారు. చిలుకూరి శ్రీనివాస్ కోరిక మేరకు ఆయన కడియం విచ్చేశారు. విభిన్న కళాకారుడైన నారాయణమూర్తితో రచనల పరంగా తనకు అనుబంధం ఉందని శ్రీనివాస్ తెలిపారు.

పిఎంపిల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-మండపేట

పిఎంపిల అందించే సేవలు అభినందనీయమని సీనియర్ వైద్యులు, ఆలమూరు మాజీ ఎంఎల్‌ఎ డాక్టర్ బిక్కిన కృష్ణార్జున చౌదరి అన్నారు. స్థానిక టౌన్ హాల్ వద్ద ఆదివారం జరిగిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలపై అవగాహన పెంపొందించుకుంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కషి చేయాలని సూచించారు. రాజమహేంద్రవరానికి చెందిన వీస్టార్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సింగంశెట్టి వెంకట చైతన్య మాట్లాడుతూ మూత్రపిండాలు, మూత్రాశయ వ్యాధులపైనా ప్రొస్టేట్ గ్రంధిలో ఎదురయ్యే ఇబ్బందులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండపేట, ఆలమూరు మండలాల పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు కోన సత్యనారాయణ, మండల కార్యదర్శి మారిశెట్టి సత్యనారాయణ, పిఎంపి అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు.

మాట్లాడుతున్న బిక్కిన

నూకాంబిక జాతరకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చింతలూరు నూకాంబిక అమ్మవారు పెద్ద జాతర మార్చి 20న జరగనుంది. జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కార్యనిర్వాహక కార్యదర్శి ఉండవల్లి వీర్రాజు చౌదరి, ధర్మకర్తల మండలి చైర్మన్ నూకపెయి సూరిబాబు, దేవాదాయ శాఖ అధికారి భాస్కర శ్రీనివాసు ఆదివారం తెలిపారు. అలాగే 20న జాతర, 21న తీర్థం, 22న ఉగాది రోజులలో అమ్మవారి బద్ది కడుగుట ప్రాధాన్యత కార్యక్రమాలని ఇఒ తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించనున్నారని స్థానిక ఎస్‌ఐ శివప్రసాద్ తెలిపారు.

ప్రకటన

నా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, జగన్నాథపురం కాపురస్తులు **పట్నాల రామారావు గారి కుమారుడు పట్నాల ప్రవీణ్** గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి అనగా ప్రస్తుతం నివసిస్తున్న రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ కాపురస్తులు దువ్వూరి (లేటు) సోమయాజులు గారి కుమారుడు **దవ్వూరి వెంకట కామేశ్వర శర్మ** గారు వారి కుమారుడు **సుబ్రహ్మణ్య సోమయాజులు** గార్కి కాకినాడ అర్బన్ మండలం, జగన్నాధపురం కాపురస్తులు (లేటు) వెంపరాల సూర్యనారాయణ మూర్తి గారి భార్య వెంపరాలు సూర్యకాంతం ఆమె జీవిత కాలమందు ది.06-01-2011 తేదీ తనకు ఉన్నటువంటి 221 చ॥గ॥ ఆస్తిని ఒక వీలునామా దస్తావేజు నెం.6/2011 రిత్యా అందలి ఎ-వాటా షెడ్యూలు ఆస్తి 69 చ॥గ॥ జొన్నలగడ్డ లక్ష్మి కాంతం, బి-వాటా షెడ్యూలు ఆస్తి 69 చ॥గ॥ దువ్వూరి వెంకట కామేశ్వర శర్మకు మరియు సి-వాటా షెడ్యూలు ఆస్తి 83 చ॥గ॥ శ్రీరామచంద్రమూర్తి గార్లకు విభజించినారు. బి-వాటాను అమ్మచూపగా వారి వద్దనుండి నా క్లయింటు కొనుగోలు చేయుటకు ఏర్పాటు చేసికొనియున్నారు. సదరు ఆస్తియందు ఎవరికైననూ ఎటువంటి హక్కులు గాని, క్లయిములు గాని, అభ్యంతరములు గాని ఉన్న ఎడల ఈ ప్రకటన ప్రచురించిన వారం రోజులలో లిఖిత పూర్వకంగా నా క్లయింటుకు గాని, ఈ క్రింది అడ్రసుకు గాని తెలియజేయవలెను. లేని ఎడల ఈ ఆస్తిని నిర్వివాద నిష్పేచి ఆస్తిగా భావించి నా క్లయింటు కొనుగోలు చేయుదురు. తరువాత వచ్చు ఆక్షేపణలు నా క్లయింటుని బైండు చేయజాలవు.

బి-షెడ్యూలు ఆస్థి: తూ॥గో॥ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సబుడి, జగన్నాథపురం, కూర్మావారి వీధి, వార్డు నెం.22రు, టి.ఎస్.నెం. 772, పాత డో.నెం. 52-7-2రుకు ప్రజంటు డో.నెం.52-7-3రు గల పెంకుటి ఇల్లు, తూర్పు వైపున గల చ॥గ॥ 69లు లేక 57.69 చ॥మీ॥లు నివేశ్న స్థలము అందుల పెంకుటి ఇంటి భాగముకు హద్దులు, కొలతలు వివరం:

తూర్పు: అ॥40-0లు సి-షెడ్యూలు ఆస్థి. **పడమర:** అ॥40-0లు ఎ-షెడ్యూలు ఆస్థి. **దక్షిణం:** అ॥15-6లు సి-షెడ్యూలు ఆస్థి. **ఉత్తరం:** అ॥15-6లు కూర్మావారి వీధి. యావత్తు ఈజిమెంటు హక్కులుతో సహా.

దండుప్రోలు నాగబాబు, అడ్వకేట్,
డో.నెం.51-3-10, నున్నావారి వీధి, జగన్నాథపురం, కాకినాడ. సెల్: 98484 22089

యానాం వార్తలు

సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఆర్‌ఎఒ మునిస్వామి

ఆపద మిత్రలో వాలంటీర్‌గా చేరాలి

ప్రజాశక్తి - యానాం

ప్రకతి వైపరీత్యాల సమయంలో యానాం రక్షణ కోసం ఆపద మిత్ర పథకంలో స్వచ్ఛందంగా చేరాలని ఆర్‌ఎఒ మునుస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీను నిర్వహించారు. ప్రాంతీయ పరిపాలన కార్యాలయం నుంచి కె.జంక్షన్, పిల్లరాయవీధి, హైస్కూల్ రోడ్ మీదుగా ఎస్‌ఆర్‌కె ఆర్ట్స్ కళాశాలలో సైకిల్ ర్యాలీ ముగిసింది. 11 రోజులపాటు ఈ కార్యక్రమాలు జరుగుతాయని రెవెన్యూ శాఖ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి సి.గణేషన్, సుభాన్, వాలంటీర్లు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: PEDDAPURAM
Creditor I.P.No. 4/2023

Between:
Chikkam Venkata Krishna Prasad ...*Petitioner*

AND

[1] Chekkapalli Venkatraju
[2] Chekkapalli Simgarayya
[3] Chekkapalli Bhoolakshmirao
[4] Achanta Harshita
[5] The Official Receiver, E.G.Dt. Rajamahendravaram. ...*Respondents*

It is informed to all the public that the above named Petitioner has made above numbered Insolvency Petition before the Hon'ble Court praying to adjudicate the above named 1st respondent as INSOLVENT and annul the registered settlement deed dt.6-10-2022 vide Doc. No. 9098/2022, executed by 1st respondent along with his people, in favour of 2nd respondent; and registered settlement deed dt.6-10-2022 vide Doc. No.9099/2022, executed by 1st respondent along with his people, in favour of 2nd respondent; and registered settlement deed dt.6-10-2022 vide Doc. No.9100/2022, executed by 1st respondent along with his people, in favour of 3rd respondent; and registered sale deed dt.2-11-2022 vide Doc. No.9815/2022, executed by 1st respondent along with his people in favour of 4th respondent, holding that those transfers are an act of insolvency, and to appoint Official Receiver for administration properties covered under above registered documents.

It is informed to you all the people, that if anybody has any objections, for adjudicating the 1st respondent as INSOLVENT and for annulment of above registered documents relating to respective properties covered under above registered documents, as an act of Insolvency, and to appoint official Receiver for Administration properties covered under above registered documents, shall attend in person or through an advocate before above **Hon'ble Court on 28-03-2023 at 10:30 A.M.** to submit their objections, without fail. Please Note that if no objections were received from anybody in this regard, the matter will be proceed further and will adjudicate as per Law and Procedure.

This Notice Publication was published in this Paper as per order of Hon'ble Court.

D.V.S.S.RAMACHANDRA RAO
Advocate for Petitioner,
Sivalayam street,
Balaji Paradise Apartment,
Peddapuram Town-533437.
Cell: 99856 91536

PUBLIC NOTICE

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: PEDDAPURAM
Creditor I.P.No. 9/2023

Between:
Achanta Ramachandrarao ...*Petitioner*

AND

[1] Chekkapalli Venkatraju
[2] Chekkapalli Simgarayya
[3] Chekkapalli Bhoolakshmirao
[4] Achanta Harshita
[5] The Official Receiver, E.G.Dt. Rajamahendravaram. ...*Respondents*

It is informed to all the public that the above named Petitioner has made above numbered Insolvency Petition before the Hon'ble Court praying to adjudicate the above named 1st respondent as INSOLVENT and annul the registered settlement deed dt.6-10-2022 vide Doc. No. 9098/2022, executed by 1st respondent along with his people, in favour of 2nd respondent; and registered settlement deed dt.6-10-2022 vide Doc. No.9099/2022, executed by 1st respondent along with his people, in favour of 2nd respondent; and registered settlement deed dt.6-10-2022 vide Doc. No.9100/2022, executed by 1st respondent along with his people, in favour of 3rd respondent; and registered sale deed dt.2-11-2022 vide Doc.No.9815/2022, executed by 1st respondent along with his people in favour of 4th respondent, holding that those transfers are an act of insolvency, and to appoint Official Receiver for administration properties covered under above registered documents.

It is informed to you all the people, that if anybody has any objections, for adjudicating the 1st respondent as INSOLVENT and for annulment of above registered documents relating to respective properties covered under above registered documents, as an act of Insolvency, and to appoint official Receiver for Administration properties covered under above registered documents, shall attend in person or through an advocate before above **Hon'ble Court on 28-03-2023 at 10:30 A.M.** to submit their objections, without fail. Please Note that if no objections were received from anybody in this regard, the matter will be proceed further and will adjudicate as per Law and Procedure.

This Notice Publication was published in this Paper as per order of Hon'ble Court.

P.NARAYANA MURTHY
Advocate for Petitioner,
Ramaraopeta,
Peddapuram Town-533437.
Cell: 99491 32087